


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 8 ఏప్రిల్ 2025 10 పేజీలు


## అంగన్‌వాడి కేంద్రాలు

# అస్తవ్యస్తం..!




- అంగన్ వాడి కేంద్రాలలో సమస్యలు తిష్ట..
- సమయపాలన పాటించని సిబ్బంది..?
- పలుచోట్ల డుమ్మా కొడుతున్న టీచర్లు
- బాలింతలకు గర్భిణీలకు శిశువులకు సరిగా అందని పోషక పదార్థాలు..
- మండలంలో 54 అంగన్ వాడి కేంద్రాలు
- 54 కేంద్రాలకు ఒక్కరే సూపర్వైజర్...
- క్షేత్రస్థాయిలో కానరాని అధికారుల పర్యవేక్షణ..?



సూర్య గంభీరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో కొన్ని అంగన్ వాడి కేంద్రాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. కొన్ని కేంద్రాలలో సమస్యలు తాండవిస్తున్నాయి. అసంపూర్తి భవనాలు అద్దె భవనాలతో ఆట స్థలం లేక ఆలనా పాలన కరువైంది. అధికారుల పర్యవేక్షణ కొరవడింది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు నెరవేరడం లేదనే విమర్శలు ఉన్నాయి. 2లో



## వైభవంగా రాములోరి

# పట్టాభిషేక మహోత్సవం



సూర్య, ఇల్లందకుంట

అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సోమవారం రాములోరి పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా జరిపారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు, పండితుల వేద మంత్రోత్సరణల మధ్య ఈ కార్య్ర కమం కొనసాగింది. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి పట్టాభిషేకాన్ని కనులారా చూసేందుకు పరిసర (మిగతా 2లో)

## పారిశుద్ధ్య కార్మికులందరికీ

# బీమా ప్రీమియం చెల్లించాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి



# ప్రతి చిన్నారికి కంటి వైద్య పరీక్షలు చేయాలి

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య తంగళ్లపల్లి

అంగన్వాడి కేంద్రాల్లో చదివే ప్రతి చిన్నారికి కంటి వైద్య పరీక్షలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బ్లైండ్ నెస్ ప్రివెన్షన్ వీక్ అందత్వ నివారణ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లోని (మిగతా 2లో)



# అంగన్ వాడి కేంద్రాలు అస్తవ్యస్తం...!

**సూర్య గంభీరావుపేట**

**- సమయానికి తెరుచుకొని కేంద్రాలు..**

అంగన్ వాడి కేంద్రాలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉండాలి.వేసవి కాలం కావడంతో మార్చినెల 14 నుండి ఉదయం 8 గంటలనుండి 12:30 వరకు నడుస్తున్నాయి.అలా తెరిచిన దాఖలాలు చాలా చోట్ల కనబడటం లేదనే విమర్శలు కోకొల్లలు. సమయపాలన అధ్వానంగా తయారైంది. ప్రతిరోజు అంగన్ వాడి కేంద్రాల పనితీరును తనిఖీ చేయాల్సిన సూపర్వైజర్ దానిని విస్వరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంగన్ వాడి కేంద్రాల నుండి బాలింతలు గర్భిణీలు నవజాత శిశువులకు అందాల్సిన పోషక పదార్థాలు క్రమంగా అందడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

**- కానరాని సమయపాలన..**

గంభీరావుపేట మండలంలో అంగన్ వాడిలను రెండు సెక్టార్లుగా గంభీరావుపేట సెక్టరులో 30 లింగన్నపేట సెక్టరులో 24 గా విభజించారు. ఈ రెండు సెక్టార్ల పరిధిలో 54 అంగన్ వాడి కేంద్రాలు నడుస్తున్నాయి.ఈ సెంటర్లలో 50 శాతానికి పైగా టీచర్లు సమయపాలన పాటించడం లేదు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు టీచర్లు ఉండాల్సి ఉండగా వారు సమయానికి రాకుండా ఇష్టానుసారంగా వస్తున్నట్లు గ్రామాల్లో ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. చిన్నారులను తీసుకెళ్లి సెంటర్ తీసేదాకావేచి ఉంటున్నామని చిన్నారుల తల్లిదండ్రులు వాపోతున్నారు. కొన్ని అంగన్ వాడి సెంటర్లలో ఆయాలే అన్ని చూసుకుంటున్నట్లు సమాచారం.

**- కానరాని సూపర్వైజర్ పర్యవేక్షణ..**

అంగన్ వాడి కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ సమయపాలన సక్రమంగా అమలు చేసే బాధ్యత సూపర్వైజర్లది. 5 ఏళ్లలోపు చిన్నారులతో పాటు బాలింతలకు పోషకాహారం పలు విషయాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్ వాడి టీచర్లదే. మీరు ఈ పనులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారా?లేదా? అనే అంశాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు అందించాలి. అయితే సూపర్వైజర్ మాత్రం అలాంటి పరిశీలనలు చేసినట్లు ఎక్కడా కనిపించడం లేదు. సూపర్వైజర్ పర్యవేక్షణ కొరవడడంతో కొన్ని చోట్ల టీచర్లు విధులకు సరిగా హాజరు కావడం లేదని పలు గ్రామాల గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**- అసంపూర్తిగా పలుగ్రామాల అంగన్ వాడి భవనాలు.**

మండలంలోని నర్మాల ముస్తఫా నగర్ రాజుపేట గజ సింగవరం ఇలాపలు గ్రామాలలో అంగన్ వాడి భవనాలు అసంపూర్తి నిర్మాణంలో ఏళ్లుగా దర్శనమిస్తున్నాయి. అద్దె భవనాలలో సరిపడా ఆటస్థలం లేక కిషోర బాలికలు అవస్థలు పడుతున్నారు. మండలంలోని అంగన్ వాడి కేంద్రాలను అధికారులు పర్యవేక్షించి అసంపూర్తి భవనాలకు నిధులు మంజూరు చేసి భవనాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి .ఇకనైనా ఉన్నతాధికారుల దృష్టి సారించి అంగన్ వాడి కేంద్రాలను పర్యవేక్షించి గాడిలో పెట్టాల్సి ఉంది.

**- సమయపాలన పాటించకపోతే చర్యలు..**

ప్రతి అంగన్ వాడి టీచర్, ఆయా తప్పకుండా సమయపాలన పాటించాలి. సమయపాలన పాటించని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటాం.నెలవారీ మీటింగ్ లో సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచిస్తున్నాం. మండలంలో రెండు సెక్టార్ల పరిధిలో 54 కేంద్రాలలో క్రమం తప్పకుండా సెంటర్లను తనిఖీ చేస్తున్నాము.గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులకు పోషక పదార్థాలు క్రమం తప్పకుండ అందించాలి.

**- రేణుక, ఐసీడీఎస్ సూపర్ వైజర్,గంభీరావుపేట**

## ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కి రాజీనామా.

**సూర్య. ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపెల్లి రాఘవ రెడ్డి పదవి కి రాజీనామా చేసినట్లు సోమవారం ప్రకటనలో తెలిపారు. కొన్ని కారణాల రీత్యా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు,ఇన్ని రోజులు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా కష్ట సమయంలో మీ అందరి సహకారంతో పార్టీ అధ్యక్షులుగా నా శాయశక్తుల పని చేస్తూ వచ్చానన్నారు. శ్రమకు ఫలితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది వచ్చిన తర్వాత మీ అందరికీ అందుబాటులో ఉంటూ మీ అందరి సహాయ సహకారలతో ఇన్ని రోజులు పార్టీ మండల అధ్యక్ష పదవికి నా శక్తివంచన లేకుండా పనిచేశానన్నారు. రాజకీయాలకు అతీతంగా ఏ వ్యక్తి నా దగ్గరికి వచ్చినా నా శక్తి మేరకు సాయం చేశానని, అనుకోని పరిస్థితుల వల్ల పార్టీ అధ్యక్ష పదవికి మాత్రమే రాజీ నామా చేస్తున్నానని ప్రకటనలో పేర్కొన్నారు.


**పోయినవి**

షేక్ అఫిజ్ ఉల్ల w/o షేక్ అహ్మదుల్లా H.no.6-2-128 అశోక్ నగర్ కరీంనగర్ అను నాయొక్క డాక్యుమెంట్ నంబర్ 3011 /2010 కు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ మా ఇంటి వస్తువులు 3.04.2025 రోజున సవరన్ స్ట్రీట్ నుండి సాయిబాబా టెంపుల్ రోడ్‌కు తరలించే క్రమంలో మధ్యలో పోయినవి.కావున నా డాక్యుమెంట్స్ ఎవరైనా దొరికితే ఈ క్రింది నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు.

**Ph.no 98496 49615**

**పోయినవి**

పర్వీన్ సుల్తానా w/o హస్నబిన్ అహ్మద్ H.no.3-4-112 సవరన్ స్ట్రీట్ కరీంనగర్ అను నాయొక్క డాక్యుమెంట్ నంబర్ 5458/2010కు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ మా ఇంటి వస్తువులు 3.04.2025 రోజున సవరన్ స్ట్రీట్ నుండి సాయిబాబా టెంపుల్ రోడ్‌కు తరలించే క్రమంలో మధ్యలో పోయినవి. కావున నా డాక్యుమెంట్స్ ఎవరైనా దొరికితే ఈ క్రింది నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు.

**Ph.no.94409 34186**

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# పారిశుద్ధ్య కార్మికులందరికీ బీమా ప్రీమియం చెల్లించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో పనిచేస్తున్న సుమారు 2700 పారిశుధ్య కార్మికులందరికీ బీమా ప్రీమియం చెల్లించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. మరణించిన ఇద్దరు పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ చెక్కులు పంపిణీ చేశారు. ఇల్లందకుంట మండలం మల్యాల కు చెందిన గురుకొండ రాజబాబు, శ్రీరాముల పల్లెకు చెందిన తిరుపతి మరణించగా వారి కుటుంబ సభ్యులకు పి.ఎం.జె.జె.బి.వై పథకం ద్వారా మంజూరైన రూ.రెండు లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఎందుకు సంబంధించిన ప్రీమియం గత ఏడాది జిల్లా యంత్రాంగమే చెల్లించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో జిల్లా యంత్రాంగం తరపున జిల్లాలోని సుమారు 2700 మంది పారిశుద్ధ్య కార్మికులకు బీమా ప్రీమియం చెల్లించామని గుర్తు చేశారు. కార్మికుల నుండి ఒక్క రూపాయి తీసుకోకుండా సుమారు పది లక్షల రూపాయల వరకు బీమా చెల్లి ప్రీమియం చెల్లించిందని అన్నారు. వివిధ కారణాలవల్ల కార్మికులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.ఈ ఏడాది కూడా కార్మికులందరికీ బీమా ప్రీమియం జిల్లా యంత్రాంగం ద్వారానే చెల్లించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు నిర్వహించి కార్మికులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని, అందరికీ హెల్త్ కార్డులు అందజేయాలని అన్నారు. గతంలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపుల ద్వారా కొందరు పారిశుధ్య కార్మికుల్లో టీబీ వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తున్నామని, న్యూట్రిషన్ కిట్టు తో పాటు ప్రతి నెలా వేయి రూపాయలు అందజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్మికులకు రూ.20 లక్షల బీమా ప్రీమియం చెల్లించిన మున్సిపల్ కమిషనర్ ఆయూబ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్, ఆర్డిఓ మహేశ్వర్, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, ఎల్డీఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

# గాంధీజీ, అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాం

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, వీణవంక**




దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి, రాజ్యాంగ ఉల్లంఘనకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతుందని, ఇది దేశ సమగ్రతకు భంగం వాటిల్లుతుందని, గాంధీజీ, అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాం అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం వీణవంక మండలం ఘన్ముకుల, మల్లన్న పల్లె, బ్రాహ్మణపల్లి, దేశాయిపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాల్లో ఏఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమంలో ప్రణవ్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా బిజెపి నాయకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరిచారని, దీనికి క్షమాపణ చెప్పి, మంత్రి పదవి నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రతో గ్రామ, గ్రామాన వాడ, వాడలా బిజెపి అవలంభిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. దేశ సమగ్రతకు తామంధరం కట్టుబడిఉంటామని ప్రతిజ్ఞ చేశారు. డప్పు చప్పుళ్ళతో వాడ, వాడలా తిరుగుతూ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనట్టుగా రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందజేస్తున్నామని అన్నారు. ఉచిత సన్నబియ్యం పథకం ద్వారా ప్రభుత్వంపై ఏటా 2300 కోట్ల రూపాయల భారం పడుతున్న పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఒక్కొక్కటిగా పనులు చేస్తూ వస్తున్నామని, రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, పంజాల సతీష్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సునీల్, సతీష్ గౌడ్, ఎండి. రషీద్, జమ్మికుంట దేవస్థానం డైరెక్టర్ మధుకర్ రెడ్డి, మేకల ఎల్లారెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి, రామ్ రెడ్డి, మండల గట్టయ్య, పైడి కుమార్, మధుసూదన్, కర్ర రాం గోపాల్ రెడ్డి, సతీష్ యాదవ్, ఐలయ్య యాదవ్, కేశవరెడ్డి, చేపూరి రాజు, చొక్కా రావు, అనిల్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రాములోరి పట్టాభిషేక మహోత్సవం

(మొదటి పేజి తరువాయి)

ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని భక్తజనం ఆద్యంతం రెప్ప వాల్చకుండా వీక్షించారు. ఆలయ ప్రాంగణం శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగింది. పట్టాభిషేకానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో కందుల సుధాకర్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి కంటి వైద్య పరీక్షలు చేయాలి

(మొదటి పేజి తరువాయి)

06 నెలల నుంచి 06 ఏండ్లలోపు పిల్లలందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని తంగళ్లపల్లి మండలంలోని బస్వాపూర్ లో ఏర్పాటు చేయగా,ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ప్రారంభించారు.వైద్య పరీక్షలు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లోని విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఏమైనా లోపాలు గుర్తించిన పిల్లలకు మందులు అందజేయాలని సూచించారు. ఎక్కువ ఇబ్బంది పడే విద్యార్థులకు ప్రభుత్వ దవాఖానల్లో వైద్యం అందించాలని తెలిపారు. బస్వాపూర్ లోని ప్రాథమిక పాఠశాల,అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల హాజరు శాతం, పాఠాలు బోధిస్తున్న తీరు,విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం,జిల్లా వైద్యాధికారి రజిత,వైద్యులు నయీమాజహా, సంపత్, ఉపాధ్యాయులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### పదోన్నతి పొందిన పీసీలను అభినందించిన సీఐ ప్రకాష్ గౌడ్

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబ ుల్లుగా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పరశు రాములు, రవీందర్లు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందారు.పదోన్నతి పొందిన ఈ ఇద్దరు కానిస్టేబుల్లను చొప్పదండి సిఐ ప్రకాష్‌గౌడ్,చొప్పదండి ఎస్ఐ సురేందర్ లు అభినందించారు. సీఐ, ఎస్ ఐ చేతుల మీదుగా పదోన్నతి తీసుకొని పరశురాములు మెదక్ జిల్లాకి, రవీందర్ కామారెడ్డి జిల్లాకి పదోన్నతి పై బధిలి అయ్యారు.పదోన్నతి పొందిన ఇరువురిని సిఐ ఎస్ఐ, సిబ్బంధి శుభకాంక్షలు తెలియజేశారు.

## నేత కార్మికుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విడాలి

**- టి. స్కైలాబ్ బాబు**

**సూర్య సిరిసిల్ల టౌన్**

మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఓట్లను కొల్ల కొడుతున్న బండి సంజయ్ ఇక్కడి కార్మికులకు కేంద్రం నుండి ఎందుకు నిధులు తీసుకురావడం లేదో సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న చీరల ఆర్డర్ లో కూలి ఒప్పందం చేసుకోవాలని సిరిసిల్ల పవర్ లూమ్ కార్మికులు,వార్పిన్ వైపని కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆరో రోజుకు చేరినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద 24 గంటల దీక్షకు దిగారు. ఏప్రిల్ 1 నుండి కార్మికులు సమ్మె బాటలో ఉన్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదని దీంతో కార్మికులు అంబేద్కర్ చౌరస్తా వద్ద ఒక్కరోజు దీక్షను స్కైలాబ్ బాపు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవర్లూమ్ వస్త్ర పరిశ్రమకు సంబం



ధించిన అనేక మంది కార్మికులు సంవత్సర కాలంగా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే 18 మంది కార్మికులు బలవన్మరణ పొందారని అన్నారు.కార్మికులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని చేసిన పనికి తగిన కూలి ఇవ్వాలని కోరుతున్నారని అన్నారు.అధికారులు ప్రభుత్వ ప్రజాప్రతినిధులు కార్మికులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.టెంట్లు వేస్తే వేరే పార్టీ వాళ్లు దగ్గరుండి వేయించారని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.ఎప్పటికైనా కార్మికుల పక్షాన నిలబడేది ఒక్క ఎర్రజెండా మాత్రమేనని గుర్తు చేశారు. ఇప్పటికే ఎర్రజెండా నీడలో కార్మికుల సమస్యలను పరిష్కరించుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఓట్లను దండుకుంటున్న బండి సంజయ్ ఇక్కడి కార్మికులకు కేంద్రం నుండి నిధులు ఎందుకు తెస్తలేవో సమాధానం చెప్పాలన్నారు.కార్మికులకు రావాల్సిన కూలి ఒప్పందాన్ని యజమానులు తుంగల తొక్కి తక్కువ కూలి చెల్లిస్తున్నారని, 2023 సంవత్సరం బతుకమ్మ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు 10% యారన్ సబ్సిడీ డబ్బులు దాదాపు 9 కోట్ల రూపాయలు రావాల్సి ఉందనీ,అధికారులను ఎన్నిసార్లు అడిగినా కాలయాపన చేస్తున్నారని అన్నారు. 1104 మంది కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పనలో భాగంగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన వర్కర్ టు ఓనర్ పథకానికి సంబంధించి పెద్దూరు శివారులో వర్క్ షెడ్ల నిర్మాణం పూర్తయిన ప్రభుత్వం వర్కర్ టు ఓనర్ పథకంపై దృష్టి పెట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు.

## పలు మండలల మహిళ అధ్యక్షులకు నియామక పత్రాల అందజేత

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు మండలాల మహిళా అధ్యక్షులకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత నలినీకాంత్ నియామక పత్రాలను అందజేశారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షురాలు జ్యోతి, బోయిన్ పల్లి మండల అధ్యక్షురాలు రాజలక్ష్మి, తంగళ్ళపల్లి మండల అధ్యక్షురాలు హారిక రెడ్డి, ముస్తాబాద్ మండల అధ్యక్షురాలు వనిత,బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు రమాదేవి,జిల్లా వైస్ ప్రెసిడెంట్ సామల రోజా,జిల్లా సెక్రెటరిగా సరిత రెడ్డి లకి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో నియా



మక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో లక్షకు పైచిలుకు సభ్యత్వాలు చేసి ముందంజలో ఉన్నామని అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళ నాయకులు ముందుండి గెలిపించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల మధ్యకి తీసుకెళ్లాలని,కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సాధికారతలో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే క్రమంలో మహిళలకు సమైక్య సంఘాల నుండి బస్సులు కొనుగోలు చేసి మహిళలకు పెద్ద పీట వేసిందని అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సంతోషంగా ఉన్నారని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ వెలుముల స్వరూప,జిల్లా మహిళ కాంగ్రెస్ సినియర్ నాయకరాలు మడుపు శ్రీదేవి,జిల్లా మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ,సుధా,ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవరెడ్డి, బోయినిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమణారెడ్డి,తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్, సిరిసిల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వెలిశాల జ్యోతి

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలిగా మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన వెలిశాల జ్యోతిని నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కాముని వనిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపెల్లి రాఘవ రెడ్డి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేయగా నియమాకపు పత్రాన్ని సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తనపై ఎంతో నమ్మకంతో భాధ్యత యుతమైన పదవీని అందిచారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు.తన నియమాకానికి సహకరించిన ఏఎంసి చైర్ పర్సన్ ఐ రెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు భూంపెల్లి రాఘవరెడ్డి వైస్ చైర్మన్ ఎలుగందల ప్రసాద్, మాజీ ఎంపిపిలు వుట్కూరి వెంకటరమణా రెడ్డి, గుడిసే అయిలయ్య యాదవ్‌లకు, మానకొండూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ముత్యం అమర్ గౌడ్, నేరేళ్ల విజయ్, రోషాలు గౌడ్, దోమ్మాటి సంతోష్, లక్ష్మన్ కంది, జంగిటి కొమురయ్య, మల్లయ్య, సరిత, మంజూల తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ముక్తార్ పాషా ఐకెపి సెంటర్ నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజలు కొనుగోలు



చేస్తుంది దళాలను నమ్మి మోసపోవద్దు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. తూకంలో మోసం చేసినట్లయితే రైతులు తహశీల్దారు పిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఏటీఎం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంతయ్య, మదన్ నాయక్, మాజీ ఎంపిటిసి అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, హమాలీ కార్మికులు, రైతులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఈఓకి ఉద్యోగుల ఘన సన్మానం

**సూర్య, వేములవాడ**



వేములవాడరాజన్న ఆలయంలో శ్రీ రామనవమి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా పూర్తి అయిన సందర్భంగా ఆలయ ఉద్యోగుల యూనియన్ తరుపున ఆలయ ఈఓ కె వినోద్‌కి శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓలు జయకుమారి, శ్రవణ్ కుమార్, అశోక్, పర్యవేక్షకులు వరి నరసయ్య, శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్‌లు పురాణం వంశీ బొడుసు మహేష్, లత దేవి, మమతలతో పాటుగా ప్రధాన అర్చకులు మామిడిపల్లి రాములు, చంద్రగిరి శరత్ గోపన్నగారి రఘు గౌతమ్, కూరగాయల శ్రీనివాస్, సుశీల్ పెంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన బిజెపి నాయకులు

**సూర్య గంభీరావుపేట**



మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ను సోమవారం కరీంనగర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేయాలని విజ్ఞప్తి చేశారు. బండి సంజయ్‌ను కలిసిన వారిలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్, బీజేవైఎం జిల్లా నాయకుడు దీనేనేని శ్రావన్ యాదవ్, సీనియర్ నాయకులు సర్వోత్తమ్, ఎర్ర భాస్కర్, అన్వేష్ తదితరులు ఉన్నారు.


## రేపు తాళ్లపల్లిలో అక్రమ ఇసుక వేలం

**సూర్య ఇల్లంతకుంట**

మండలంలోని తాళ్లపల్లి గ్రామ శివారులో గల కోతి విగ్రహం ఆవరణలో అక్రమ, అనుమతి లేకుండా పోసిన ఇసుక డంపుకు బుధవారం వేలం వేయనున్నట్లు తహసీల్దార్ ఫరూక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. అక్రమంగా అనుమతి లేకుండా దాదాపు 8 ట్రాక్టర్ల ఇసుకను నిల్వ వున్నట్లు సమాచారం అందగా గిర్ధవార్ వెల్లి సిజ్ చేశాడు. బుధవారం ఉదయం 11గంటలకు వేలం ప్రారంభం అవుతుందని,1000లు ధరవాత్ చెల్లించి పాల్గొనాలని సూచించారు.ఇసుక డంపు వున్న ప్రదేశంలోనే గిర్ధవార్‌ను వేలం నిర్వహించాలని తహసీల్దార్ అదేశించారు.

## కేంద్ర మంత్రికి గాలిపల్లి మత్స్య సంఘం వినతి

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని గాలిపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఏంద్ర నారాయణ, సభ్యులు కలిసి కేంద్ర హెూంశాఖ మంత్రి బండి సంజయ్‌కు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గాలిపల్లి గ్రామంలోని పెద్దమ్మతల్లీ ఆలయం కాంపౌండ్వాల్, మహిళా కమ్యూనిటీ హల్ నిర్మాణానికై నిధులు కేటాయించాలని వినతిపత్రాన్ని అం దించి కోరారు. సానుకూలంగా మంత్రి బండి సంజయ్ త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు ఎంద్ర నారాయణ తెలి పారు.ఈ సందర్భంగా కేంద్ర హెూం శాఖ సహాయం మంత్రి బండి సంజయ్‌కి మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులు మహిళా సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వీరిలో సంఘ సభ్యులు కుంభం చంద్ర శేఖర్ తదితరులున్నారు.

## వేతనాలు రావడం లేదని ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవోకు వినతి

**సూర్య బోయినపల్లి**



మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని బోయిన్పల్లి మండలం ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో జయశీలకు మండల పరిషత్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు.గ్రామాల్లో ఉపాధి పని చేయిస్తున్న మాకు మూడు నెలలుగా వేతనాలు రాక కుటుంబాన్ని పోషించేందుకు ఇబ్బంది అవుతుందని వెంటనే వేతనాలు వచ్చేలా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు రంగు తిరుపతి, ప్రధాన కార్యదర్శి కుర్మ సురేష్, కోశాధికారి గోనే జయంత్, ఉపాధ్యక్షులు ఏ.దుర్గ ప్రసాద్, మహేందర్, కళ్యాణి, రమణారెడ్డి, శ్రీనివాస్, రాంప్రసాద్, స్వామి, మహేందర్‌లు ఉన్నారు.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com




# ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం బిజెపి కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు పాల్గొని మాట్లాడుతూ మన పార్టీ వ్యవస్థాపనకు పునాదులు వేసిన డాక్టర్ శ్యామ ప్రకాష్ ముఖర్జీ,దీన్ దయాల్ ఉపాధ్యాయ,అటల్ జి,ఎల్ కే అద్వానీ అప్పుడు కష్టపడి చేసిన ఫలితం ఇప్పుడు పార్టీ ఇంత బలోపేతంగా తయారుచేయబడిందని అన్నారు. అలాగే ప్రతి కార్యకర్త కూడా రాబోయే స్థానిక ఎన్నికలలో రాగద్వేషాలు లేకుండా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసి ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో, సచివాలయం పై బిజెపి జెండా ఉండేలా



ప్రతి పట్టణంలో బీజేపీ జెండా ఎగురవేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. అలాగే ఎంపీటీసీ,జడ్పిటిసి మొదలగు అన్ని పదవులు బిజెపి కైవసం అయ్యేలా ప్రతి కార్యకర్త తమ బాధ్యతగా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. తదనంతరం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో మరియు శ్రీ సీతారామ స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో చాయ్ పె చర్చ నిర్వహించి పట్టణ కార్యకర్తలు,నాయకులతో పార్టీ భవిష్యత్తు కార్యచరణపై అభిప్రాయ సేకరణలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్,రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్,బిజెపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ వెంకట్,పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్,పట్టణ ప్రధాన కార్యదర్శులు ఇట్యాల నవీన్,చెట్లపెల్లి సాగర్,జిల్లా నాయకులు సుదవేణి మహేష్,ఇందూరు తిరుమల వాసు, కస్తూరి లక్ష్మీనారాయణ,పట్టణ మాజీ అధ్యక్షులు సిరిమల ధనంజయ్, రాచమడుగు శ్రీనివాసరావు,జక్కుల జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్లు పెండెం గణేష్,మాడవేనీ నరేష్,పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్,కంఠం ఉదయ్, ఒల్లోజి నాగేష్,ఏళ్లాల నారాయణ రెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్, పోతుగంటి శ్రీనివాస్,బెక్కం అశోక్,సాడిగ మహేష్, అక్కినపల్లి వెంకటరమణ,రాధారపు సత్యనారాయణ,మిట్టపల్లి రవీందర్,పట్టణ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు,వివిధ మోర్చాల నాయకులు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు,అభిమానులు పాల్గొన్నారు.

# మహిళను లైంగికంగా వేధించి, హత్య

## - నిందితుడికి జీవిత ఖైదు,1,02,000/- రూపాయల జరిమాన

**సూర్య జగిత్యాల**

మహిళను లైంగిక వేధింపులకు గురి చేసి ఆపై హత్య చేసిన నిందితుడు ఇల్లంతకుంట శ్రీధర్‌కు న్యాయమూర్తి నీలిమ నిందితునికి జీవిత ఖైదుతో పాటు 102000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన వివాహిత మహిళను అదే గ్రామానికి చెందిన ఇల్లంతకుంట శ్రీధర్(28) అనే వ్యక్తి తరచూ లైంగికంగా వేధిస్తూ ఉండేవాడు. ఏప్రిల్ 14, 2019 రోజున మధ్యాహ్నం సమయంలో వివాహిత ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లోకి ప్రవేశించి లైంగిక కోరిక తీర్చమని వేధించగా లేదంటే చంపుతానని బెదిరించగా అందుకు ఆ వివాహిత ఒప్పుకోనందున శ్రీధర్ తన వెంట తెచ్చుకున్న కిరోసిన్ డబ్బాతో



వచ్చి మహిళను చంపాలనే ఉద్దేశంతో ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. ఈ సంఘటనలో మహిళ తీవ్ర గాయపడి బాధితురాలని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. బాధితురాలి భర్త ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు అయిన ఇల్లంతకుంట శ్రీధర్‌ని కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్‌ను విచారించిన న్యాయమూర్తి నీలిమ నిందితునికి జీవిత ఖైదుతో పాటు 102000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేస్‌లో పీపీగా మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్‌గా నాగేందర్, కిషోర్, సి ఎం ఎస్ ఎస్ ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ సాగర్, సి.ఎం.ఎస్ కానిస్టేబుల్ కిరణ్‌లు నిందితులకి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. పై కేస్‌లో నిందితునికి జైలు శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలో సోమవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కోరుట్ల, మెట్‌పల్లి అచ్స్టే బ్రిషన్ గైనకాలజిస్ట్ సొసైటీ అలాగే జమాతి ఇస్లామిక్ హిందు-ఉమెన్స్ వింగ్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని కోరుట్ల కింగ్స్ గార్డెన్లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో సుమారు 1200 మంది ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ లో భాగంగా బ్రెస్ట్ స్క్రీనింగ్ 200 మంది గర్భకోశ స్క్రీనింగ్ వందమంది బోన్ టెస్టినిటీ 200 మందికి నిర్వహించగా శిబిరంలో కంటి వైద్య ఉద్యోగ వైద్యులు మరియు జనరల్ ఫిజీషియన్ ఈసీజీ షుగర్ టెస్ట్ హిమోగ్రామ్ పరీక్షలు నిర్వహించారు. ఎముకల వైద్య నిపుణులు సర్జన్లు గైనకాలజిస్టు పిల్లల వైద్య నిపుణులు పాల్గొన్నారు. kmogs అధ్యక్షురాలు




డా.స్వీతి అనూప్ రావు మాట్లాడుతూ నిరుపేదలకు తక్షణం వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు, వ్యాధిని ముందుగా గుర్తిస్తే తగిన వైద్యం అందించినట్లయితే ప్రమాదం జరగకుండా ఉంటుందన్న ఉద్దేశంతో అన్ని రకాల పరీక్షలు నిర్వహించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనూప్ రావు, రేగొండ రాజేష్, డాక్టర్ జోష్ణ, డాక్టర్ శృతి, డాక్టర్ జగదీష్,డాక్టర్ దీప్తి, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ నరేష్, డాక్టర్ ఇంద్రనీల్ డాక్టర్ అనురాగ్ డాక్టర్ మహాదేవ్ రమేష్ డాక్టర్ అన్వేష్ డాక్టర్ మనోజ్ డాక్టర్ సోమేశ్ చెందిన వైద్యులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**- వైద్య శిబిరంలో మందులు పంపిణీ చేసిన జువ్వాడి**

కోరుట్ల నిర్వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉచిత వైద్య శిబిరానికి కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు హాజరయ్యారు, నిరుపేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తే పేదలకు మేలు చేసినట్లు అవుతుందని వైద్యులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో హర్షనీయమని అన్నారు. వైద్య శిబిరంలో ఆయన మందులు పంపించేశారు.



# తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

**సూర్య మేడిపల్లి/బీమారం**



ప్రభుత్వ ఆసుపత్రిని బీట్ స్థలంలో కాకుండా వేరే స్థలంలో కట్టాలని కోరుతూ రైతులు సోమవారం రోజు బీమారం మండల కేంద్రం లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. రైతులందరూ కలిసి వారి స్వంత డబ్బులతో వరి ధాన్యం పోసుకొనేందుకు స్థలాన్ని చదును చేసుకొని బీట్‌ను ఏర్పాటు చేసుకోగా అట్టి స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రిని కట్టి రైతులందరిని ఇబ్బందికి గురి చేయవద్దని ఆందోళనకు దిగినట్లు తెలిపారు. 1308సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు కట్టి అక్రమార్కులు ఆక్రమించుకొన్నారని,అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు అని అన్నారు. అక్రమ కట్టడాలను వెంటనే తొలగించి అట్టి స్థలంలో ప్రభుత్వ కార్యాలయాల కట్టడాలను కట్టాలని కోరారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్స్ లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు తేదీ 08ఏప్రిల్ వరకు వెబ్ సైట్ www.tgbcstudycircle.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణకు బిసి-ఏ,బి,డికి చెందిన,డిగ్రీ పూర్తి చేసి 26 సంవత్సరాల వయసులో ఉన్న అభ్యర్థులు అర్హులనీ, అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతంలో 1.50లక్షలు, పట్టణ ప్రాంతంలో 2లక్షల లోపు ఉండాలన్నారు. ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌ను తేదీ 12-04-2025న ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తామనిచెప్పారు. ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మందిని అభ్యర్థులను ఎంపిక చేస్తామని సూచించారు. శిక్షణ అనంతరం ప్రైవేట్ బ్యాంకుల్లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# రంగపేట బీట్ ఆఫీసర్ సస్పెండ్

**సూర్య సారంగపూర్**

సారంగాపూర్ మండలంలోని రంగపేట బీట్ ఆఫీసర్ రఫిక్ ను సోమవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు జగిత్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి పద్మారావు తెలిపారు. తన బీటు పరిధిలోని అటవీ ప్రాంతాన్ని రక్షించడంలో విఫలం అవడంతో పాటు అటవీ సంరక్షణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను శాఖ పరమైన చర్యల్లో భాగంగా రఫీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసామన్నారు. బీటు, సెక్షన్ అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించినా, అక్రమార్కులకు సహకరించినా శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# మామిడి తోటలను సందర్శించిన శాస్త్రవేత్తలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలోని వివిధ గ్రామాలలోని మామిడి తోటలను శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు సోమవారం సందర్శించారు. ప్రస్తుతం మామిడి తోటలు కాయ వృద్ధి చెంది టెంకె గట్టిపడే దశలో ఉన్నాయి. పలు తోటలలో తామర పురుగు ఉధృతిని గమనించినట్లు శాస్త్రవేత్తలు తెలియజేశారు సాధారణంగా మామిడి తోటలో తేనె మంచి పురుగు పూత పింద దశలో ఆశించి నష్టాన్ని కలుగజేస్తుంది. తేనెమంచు పురుగు అదుపులో ఉన్నప్పటికీ తామర పురుగు వలన పిందరాలడం, మంగు ఏర్పడి కాయ అమ్మకానికి పనికిరాకుండా చేస్తుందని తెలిపారు. నివారణ చర్యగా పురుగుల ఉధృతిని బట్టి ముందుగా వేపనూనె 3 మీ.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తర్వాత ఫిప్రోనిల్ 80%0.2 గ్రా. లేదా స్పైనోసాడ్ 45%ఎస్సి 0.3 మీ.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని అలాగే సింథటిక్ పైరిత్రాయిడ్ కీటకనాశినిలను ఈ సమయంలో వాడరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్లా శాస్త్రవేత్త డా. వై. వెంకన్న, ఫామ్ మేనేజర్ బండారి నరేష్, ఫల పరిశోధన స్థానం, సంగారెడ్డి శాస్త్రవేత్త ఏ. నితీష్, ఉద్యాన అధికారి మహేష్, మామిడి రైతులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com




# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావం పెంపొందించుకోవడానికి దోహదపడతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని పెద్దపల్లి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సోమవారం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజతయ్యారు. మొదటి విజేతగా గెలుపొందిన పెద్దపల్లి పోలీస్ టీంకు ట్రోఫితో పాటు రూ.50 వేలు, రెండో బహుమతిగా వెటర్నరీ డాక్టర్స్ టీంకు ట్రోఫి రూ. 25 వేలు నగదు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లైఫ్‌లో బిజీగా ఉండే




ఉద్యోగులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం మంచి ఆలోచన అని అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన ఐఎంఏ ప్రతినిధులను అభినందించారు. ఉద్యోగ విధి నిర్వహణకు ఆటంకం కలగకుండా నాలుగు ఆదివారాలు టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. 10 సంవత్సరాలకు ఒక ట్రెండ్ చేంజ్ అవుతుందని, ప్రస్తుతం బ్యాట్స్‌మెన్‌కు అనుకూలంగా మారిందని తెలిపారు. పోటీలలో గెలుపు ఓటములు సహజమని రన్నర్‌గా నిలిచిన అగ్రి వెటర్నరీ టీం రాబోయే పోటీలలో విన్నర్‌గా నిలిచేందుకు కృషి చేయాలన్నారు. పోలీసులు ఉద్యోగ రీత్యా ఫిట్నెస్‌గా ఉంటారని, వారు విన్నర్‌గా నిలవడంలో ఆశ్చర్యమేమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి.కృష్ణ, పెద్దపల్లి, సుల్తానాబాద్ సిఐలు ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఏడిఏ శ్రీనాథ్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రమాకాంత్, కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### - స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పౌర స్పందనలో ఫీడ్ బ్యాక్ ఎక్కువ మంది ఇవ్వండి
### - అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ

**సూర్య-గోదావరిఖని**

ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజెజెబివై), ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన (పిఎంఎస్‌బివై) పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ కోరారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఇటీవల మరణించిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు కొట్టె ప్రసాద్ కుటుంబానికి పీఎంజెబివై పథకం కింద ఎస్.బి.ఐ లైఫ్ భీమా సంస్థ జారీ చేసిన రూ.2 లక్షల చెక్కును అతని కుటుంబ సభ్యులకు ఆమె అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలవుతున్న ఈ బీమా పథకాలలో పారిశుద్ధ్య కార్మికులు, ఆర్.పి లు ప్రతి ఒక్కరూ చేరాలని సూచించారు. దురదృష్టవశాత్తు వ్యక్తి దూరమయి



నప్పటికీ బీమా సొమ్ము ఆ కుటుంబాన్ని ఆదుకుంటుందని అన్నారు. మరణించిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పిస్తున్నామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రవీందర్ సింగ్, బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ భీమా పథకం ప్రయోజనాలను వివరించారు. ఏడాదికి రూ.436 చెల్లిస్తే రూ 2 లక్షల భీమా తో పాటు మరో రూ.20 అదనంగా చెల్లిస్తే రూ.2 లక్షల ప్రమాద బీమా కూడా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి, సిబ్బంది వసుధ, శంకర్, పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, మంథని లింగయ్య, రాయమల్లు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మెప్మా ఆర్.పి లతో అదనపు కలెక్టర్ అరుణశ్రీ సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంకు సాధించేందుకు పౌర స్పందనలో ఫీడ్ బ్యాక్ ఎక్కువ మంది ఇవ్వాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పౌర స్పందనకు కూడా మార్కులు కేటాయించినందున ఎక్కువ మంది ఫీడ్ బ్యాక్ ఇస్తే మార్కులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఆన్ లైన్ లో ఫీడ్ బ్యాక్ నమోదు చేయడానికి మరో నాలుగు రోజులు గడువు ఉన్నందున స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు.

## తల్లి, నవజాత శిశువు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మాతా శిశు ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా వైద్య సిబ్బంది దృష్టి సారించాలని పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని డిఎంహెచ్ఓ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తల్లి, నవజాత శిశువుల ఆరోగ్యంపై ఏడాది పొడవునా నిర్వహించబడే ప్రచారాన్ని చేస్తున్నామన్నారు. మాతృ, శిశు మరణాలను అంతం చేయడానికి మహిళలు దీర్ఘకాలికంగా ఆరోగ్యంగా ఉండడం కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆరోగ్య వంతమైన శిశువు జన్మించడం ద్వారా యువతిగా, గర్భిణీ ద్వారా ఆరోగ్యవంతమైన శిశు జననం జరుగుతిందని అన్నారు.తల్లులు, శిశువుల ఆరోగ్యం ద్వారా కుటుంబం ఆశాజనకమైన భవిష్యత్తును ఇవ్వడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. రక్తహీనత, పౌష్టికాహార లోపం రాకుండా ముందు జాగ్రత్తగా వారిలో అవగాహన కల్పించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడంలో వైద్య సిబ్బంది తోడ్పడాలని సూచించారు.

## ప్రవీణ్ పగడాల మృతిపై శాంతి ర్యాలీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




ప్రవీణ్ పగడాల మృతిపై నిజనిర్ధారణ చేయాలని పెద్దపల్లిలో శాంతి ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలోని పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతి సందర్భంగా సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు షడక్ పాస్టర్ సుదర్శన్ మాట్లాడుతూ ఇటు తెలంగాణ ప్రభు త్వం, అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులు ప్రవీణ్ పగడాల మృతిపై సరైన న్యాయం చేయాలన్నారు. పాస్టర్ దేవిడ్ మాట్లాడుతూ ప్రవీణ్ పగ డాల మతం కన్నా మానవత్వం ఉన్నవాడని, అనాధ పిల్లలను అక్కున చేర్చు కొని విద్యను నేర్పించి వివాహాలు చేశాడన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించి, ఉద్యోగస్తులుగా మార్చాడని, వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడానికి కృషి చేశాడని తెలిపారు. కుల నిర్మూలనకు కృషి చేస్తూ, మనిషిని మతం దృష్టితో చూడకుండా మనిషిని మనిషిలా చూడాలని హితబోధ చేసేవాడన్నారు. ఇండియన్ మిషన్ స్కూల్ నుండి బస్టాండ్ అంబే ద్కర్ విగ్రహం వరకు శాంతి ర్యాలి నిర్వహించి అక్కడ కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పలువురు పాస్టర్లు,క్రిష్టియన్లు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీలను సన్మానించిన జిల్లా అధ్యక్షుడు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్సీల తో శాసన మండలి లో సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బిజెపికి చెందిన కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్యలను పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు బీజేపీని ఆదరిస్తారని,కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు తెలంగాణలో నూకలు చెల్లాయని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, గాదె రంజిత్ రెడ్డి, గుజ్జుల మల్లా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వేసవికాలంలో దాహం తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సత్యసాయి సేవా సమితి సభ్యులందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ కార్య క్రమంలో సత్యసాయి సేవ సమితి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచితంగా అంబులెన్స్ బహుకరణ

**సూర్య మంథని**



మంథని ప్రజలకు ఉచితంగా ఎనలేని సేవలు అందిస్తున్న శ్రీ సీతా రామ సేవాసదన్ వారు ధర్మపురి బ్రాహ్మణ సేవా సంఘం వారికి ఉచితంగా అంబులెన్సును అందజేశారు. శ్రీ గాయ త్రీ నిత్యాన్నదాన సత్రం, బ్రాహ్మణ సేవా సంఘం వారి అభ్యర్థన మేరకు, ధర్మపురి ప్రజల సేవ నిమిత్తం మంథని సీతారామ సేవా సదన్ వారు అంబులెన్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో సీతారామ సేవా సంఘం సంస్థ అధ్యక్షులు కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి దుద్దిల్ల గణపతి, కోశాధికారి అంబరీష్ రావు, సంయుక్త కార్యదర్శి పల్లి ప్రహ్లాద్, కార్యవర్గ సభ్యులు సువర్ణ మహా దేవ్, గట్టు ప్రదీప్, ప్రముఖ న్యాయవాది శశిభూషణ్ కాచేతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును పునః ప్రారంభించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ప్రహరీ గోడను ఆనుకొని పాత బజార్ (అవుసులవాడ) వరకు ఉన్న రోడ్డును పునఃప్రారంభించాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రం అందజేశారు. దారికి అడ్డుగా గేటు ఏర్పాటు చేయడంతో ఆ దారి ఆక్రమణలకు గురవుతోందని వివరించారు. గేటు తొలగించి రాకపోకలు పునరుద్ధరించాలని కోరారు.దీనిపై మున్సిపల్ అధికారులను విచారణకు ఆదేశించి ప్రజల సౌకర్యార్థం దారిని ఉపయోగంలోకి తేవాలని కోరారు.

# అంబేద్కర్‌పై అమిత్ షా వాక్యాలు అహంకారపూరితమైనవి

**- భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిది**
**- మూడు గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలు**

**సూర్య చిగురుమామిడి**




చిగురు మామిడి మండలంలోని సోమవారం చిన్న ముల్కనూర్,రామంచ,ముదిమాణిక్యం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్రలను పెద్ద ఎత్తున నిర్వహించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామన్న అహంకారంతోనే రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంపై అమిత్ షా అజిత వాక్యాలు చేస్తున్నారని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి. కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పార్టీ మండల ఇన్చార్జి గడ్డం విలాస్ రెడ్డి, మూడు గ్రామాలలో పాదయాత్ర చేస్తున్న క్రమంలో ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ పై బీజేపీ అగ్రనేత అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అహంకార పూరిత మైనవని అన్నారు.భారత రాజ్యాంగం ఏర్పడి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో ప్రసంగించిన అమిత్ షా దేశంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్,అంబేద్కర్ అంటూ మాట్లాడటం ఫ్యాషన్ అయిపోయిందని అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసారని గుర్తు చేసారు.దీనికి నిరసనగానే కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని, మహాత్మా గాంధీ సిద్ధాంతాలను గౌరవించుకునే కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యతనిస్తుందని,ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని చెప్పారు. తాజాగా ప్రతి పేదవాడికీ సన్నబియ్యం అందించే పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని ప్రస్తావించారు. పేద,బడుగు బలహీన వర్గాలకు,కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని తిరుపతి రెడ్డి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు యాదవ్,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,వంగర మల్లేశం,ఓరుగంటి భారతీయ దేవి,గజ్జేల రాములు,ముప్పిడి దేవేందర్ రెడ్డి,వెన్న రాజు, కొడముంజ మహేందర్,సాంబారి బాబు,అర్బన్ బ్యాంకు డైరెక్టర్లు ముక్క భాస్కర్, నాగుల, సతీష్,మార్క రాజు,గ్రామ శాఖల అధ్యక్షులు పూదరి వేణుగోపాల్ గౌడ్,వంటకాల సంపత్ రెడ్డి,కుదుబుద్దిన్,పీచు మల్లారెడ్డి, ఎనగందుల లక్ష్మణ్,మురారి రెడ్డి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అందెమేకల పరశురాములు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,అందే సురేష్,గట్టు ప్రశాంత్,బోయిని వంశీకృష్ణ, మిట్టపల్లి ఆదర్శ్,ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి,దొబ్బల బాబు,కాత తిరుపతి,కొండం మైపాల్ రెడ్డి,మర్రి శ్రీనివాస్,జెట్టి తిరుపతి, మరి రాజు యాదవ్, వర్గాల ఐలయ్య, మునిపాల కొమరయ్య,దొబ్బల తిరుపతి,మూల శ్రీనివాస్ గౌడ్,వెల్దండి వేణు, తిరుపతి రెడ్డి, సంపత్,పైడిపల్లి సతీష్ మర్రి రాజు గట్టు రమేష్,జంగం శేఖర్,ఇరుకుల్ల ఆనంద్,పందిపెల్లి నవీన్,జిల్లెల శ్రీనివాస్, బూత్కూర్ శంకర్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింగరేణి వ్యాప్తంగా నీటి ఎద్దడి నివారణకు 50 మినీ చెరువుల ఏర్పాటు చేయాలి

**- నీటి కుంటలుగా మూతపడిన ఓ.సి.సంపులు - ఓవర్ బర్డెన్ గుట్టల మధ్య నీటి తటాకాలు ఏర్పాటు**
**- ఎండాకాలంలో కూడా సింగరేణి ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించే ప్రయత్నం**
**- జీవావరణ వృద్ధికి, జలచరాలు, పశుపక్ష్యాదుల పెరుగుదలకు ఊతం**
**- సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం ఆదేశాలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ, కోట్లాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న సింగరేణి సంస్థ, తాజాగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి "సింగరేణి నీటి బిందువు-జల సింధువు" అనే నినాదంతో ఒక విశిష్ట పర్యావరణహిత, ప్రజోపయోగ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. సకల జీవరాసులకు, పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ, మైనింగ్ ప్రాంతంలోనూ, ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ చెరువులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత చెరువులలో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ఏరియా జీఎంలతో, అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనరుల వృద్ధికి కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నేనావత్ బలరాం మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో భూగర్భజలాలను పెంచడం కోసం, సమీప గ్రామాల





ప్రజలకు ఎండాకాలంలో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం, ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా నీటి బిందువు- జలసింధువు అని నినాదంతో జల వనరుల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి చేపట్టనున్న చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, తాగునీరు ,సాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూగర్భ జలాల పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి ప్రాథమికంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటికే బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ సంపుల్లో నీటి శాతాన్ని పెంచాలని, తద్వారా సమీప ప్రాంతాల్లో వాటర్ టేబుల్ (నీటి ఫలకం)ను వృద్ధి చేయాలని నిర్ణయించారు.ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంపుల మధ్య ఏర్పడే లోతట్టు ఖాళీ ప్రదేశాలను ఇకపై చిన్నపాటి నీటి తటాకాలుగా తీర్చిదిద్దాలని, వీటిని వర్షపు నీటితో, లేదా ఓపెన్ కాస్ట్ నుండి బయటకు పంపించే నీటితో నింపాలని భావిస్తున్నారు. పై విధంగా ఏర్పాటు చేసిన జలవనరుల కేంద్రాలలోనికి నీరు చేరడానికి, చేరిన నీరు బయటకు పంపించి సద్వినియోగం చేయడానికి కొన్ని సివిల్ నిర్మాణపు పనులు కూడా శాఖాపరంగా చేపట్టాలని నిర్ణయించారు. అలాగే సింగరేణి గని ప్రాంతాలకు వెలుపల 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తరాల నాటి చెరువులు, కుంటలను కూడా అభివృద్ధి చేయాలని, వాటిలో ఎక్కువ నీరు నిలువ ఉంచేందుకు పూడిక తీయడం వంటి పనులు కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు స్థానిక గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థల అంగీకారాన్ని పొంది, ఈ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చూడాలని కూడా నిర్ణయించారు. పై చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూమి లోపల నీటి ఫలకం పెరిగి జలవనరులు వృద్ధి చెందుతాయని, ఈ నీటిని తాగునీరు, సాగునీటికి కూడా వినియోగించేలా జాగ్రత్తలు తీసుకోవాలని యోచిస్తున్నారు. ఈ తటాకాలు కేవలం జల వనరుల పెంపుదలకు మాత్రమే కాక ఆ ప్రాంత జీవావరణ పరిరక్షణ కూడా ఉపయోగపడతాయని, వీటిలో చేపలు, కప్పలు వంటి జలచరాలను కూడా వృద్ధి చేయవచ్చు అని భావిస్తున్నారు. సింగరేణి ఏర్పాటు చేయనున్న ఈ జల వనరుల కేంద్రాలలోని నీటిని శాస్త్రీయంగా ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ నాణ్యత పెంపుదలకు చర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ వారి సూచన మేరకు సింగరేణి సంస్థ ఈ భారీ పర్యావరణహిత పథకాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది.ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈఅండ్ఎం),ఎల్. వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు (పా,పి అండ్ పి), హైదరాబాద్ కార్యాలయం నుండి ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభాని, ఫారెస్ట్ అడ్వైసర్ మోహన్ పరిగెన్ పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్‌కి ఘన సన్మానం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన ఆకుల జయంత్‌ని జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొప్ప దేవయ్య,కల్లూరి రాజు, మిత్రబృందం




ఆధ్వర్యంలో పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించినారు.

## ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల వ్యవస్థికరణ పథకంపై శిక్షణ తరగతులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళ సంఘాల వారు ఆర్థికంగా ఎదగాడానికి వివిధ ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేసుకొని అభివృద్ధి చెందాలని అందులో భాగంగా ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల వ్యవస్థికరణ పథకం ద్వారా 35% సబ్సిడీతో రుణాలు అందివ్వడం జరుగుతుందని జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ చరణ్ దాస్ అన్నారు. సోమవారం జగిత్యాల ఐకేపీ సెర్ప్ కార్యాలయంలో పి.యం.ఎఫ్.ఎమ్.ఇ. ద్వారా రుణాలు తీసుకొని వివిధ రకాల యూనిట్లు పెట్టుకున్న వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. జిల్లా డి.పి.యం. వెంకటేష్ మాట్లాడుతు వివిధ రకాల ఉత్పత్తులకు సంబంధంచి మంచి నాణ్యతతో కూడిన ఉత్పత్తులతో పాటు వాటికి ప్యాకింగ్, బ్రాండింగ్ అతి ముఖ్య మని తద్వారా మంచి మార్కెటింగ్ సౌకర్యం ఏర్పడి ఆ వస్తువులకు డిమాండ్ పెరిగి యూనిట్ నిర్వాహకులకు మంచి ఆదాయం లభిస్తుం దని అన్నారు.మూడు రోజుల పాటు ఇట్టి శిక్షణ ఉంటుందని శిక్షకులు తెలిపారు.ఇట్టి శిక్షణలో జిల్లా రిసోర్స్ పర్సన్ వంశీ కృష్ణ, జిల్లా స్థాయి శిక్షకులు కోల శ్రీనివాస చక్రవర్తి, మండల ఏపియం వోదెల గంగాధర్, సి సి.లు పి.గంగారాం, బి. రవీందర్,బి. మరియా, జి. శ్రీనివాస్, పి. విద్యాసాగర్, సిబ్బంది పద్మ, సురేందర్, జగిత్యాల రూరల్, అర్బన్, సారంగాపూర్, వెల్గటూర్ మండలాలకు చెందిన యూనిట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## తడగొండ వాసికి జిల్లా ఉత్తమ రైతు పురస్కారం

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పొలస, జగిత్యాలలో జరిగిన ఉత్తర తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా సమావేశంలో వ్యవసాయంలో తాను పాటిస్తున నూతన పద్ధతులకు, ఇతర రైతులకు వ్యవసాయ, వ్యవసాయేతర అంశాలలో సలహాలు సూచనలు ఇస్తూ వారి సామాజిక ఆర్థిక స్థితి గతులను మెరుగు పడడంలో తోడ్పడినందుకు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఉత్తమ రైతు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని రైతు సంఘాలు, గ్రామస్తులు అభినందించారు.

## ఇల్లంతకుంటలో పొద్దు తిరుగుడు కొనుగోలుకు ప్రభుత్వం అనుమతి

**- ఏర్పాట్లు ముమ్మరం, త్వరలోనే ప్రారంభం చేస్తాం**
**- ఏఎంసిచైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి**

**సూర్య, ఇల్లంతకుంట**

మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పొద్దు తిరుగుడు కోనుగోలు కు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఏఎంసి చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ స్థలంలో పొద్దు తిరుగుడు పోసేందుకు అనువుగా వుండేందుకు అన్నీ రకాలుగా ఏర్పాటుకు ముమ్మర చర్యలు చేపట్టి, త్వరలోనే కొనుగోలును మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాన్ని కేంద్రానికి తెచ్చి మద్దతు ధర క్వింటాలుకు 7280/-లను పొందాలని, రైతు అబివృద్ధికి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్లు, అధికారులు వున్నారు.

## సన్న బియ్యం పథకం ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి

**సూర్య మంథని**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంథని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రమాదేవి ప్రారంభించారు. మంథని మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు కూచిరాజుపల్లి రేషన్ షాప్ లో లబ్ధిదారులకు సన్న బియ్యం పథకం ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, కాంగ్రెస్ నాయకురాలు మాదాసు పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాగెల్లి జానీ, మిట్టపల్లి కిషోర్, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కేసీఆర్ స్క్రిప్ట్ రాసి పంపుతే బండి చదువుతున్నట్టు ఉంది

## - బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో కానీ మా నాయకులను అంటే ఊరుకోం
## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రవర్తిస్తున్న తీరు ఉట్టికి అందనోడు ఆకాశంను అందుకోవాలని చూసినట్టు ఉందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి చేత కాదు కానీ ఎప్పుడు ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు మాట్లాడి వార్తల్లో ఉండాలని చూస్తాడని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌పై బండి సంజయ్ కుమార్ చేసిన వాఖ్యలను ఖండించారు.బండి వాఖ్యలను చేస్తుంటే కెసిఆర్ రాసి పంపిన స్క్రిప్ట్‌ను చదువుతున్నట్టు ఉందని గతంలో బండి బిజెపి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అవసరం లేకున్నా కరీంనగర్‌లోని గల్లీలో ఉన్న బిజెపి ఆఫీస్‌లో బండి నిరాహార దీక్ష చేపడితే నిరాహార దీక్ష చేపట్టిన రెండు



గంటలకే అప్పటి కెసిఆర్ ప్రభుత్వం గ్యాస్ కట్టర్లతో ఫైర్ ఇంజన్లతో హంగామా చేశారని అదంతా బండికి మైలేజీ రావాలని మ్యాచ్ ఫిక్సింగ్‌తో జరిగినట్టు ఉందని అన్నారు. అదే విధంగా ఇప్పుడు బండి మళ్లీ బిజెపి అధ్యక్షుడు కావాలని కెసిఆర్,బండి ఆడుతున్న నాటకంలాగా ఉందని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో మాకు అభ్యంతరం లేదు కానీ మా నాయకుల చిత్త శుద్ధిపై మాట్లాడితే ఊరుకునేది లేదని నరేందర్ హెచ్చరించారు. రాష్ట్రంలో కులగణన చేసి బిసి రిజర్వేషన్‌కు శాసన సభలో బిల్లు ఆమోదం చేపించిన ఘనత మా నాయకులదని నీకేమాత్రం చిత్త శుద్ధి ఉన్నా కేంద్ర ప్రభుత్వంచే అనుమతి ఇప్పించాలని డిమాండ్ చేశారు.జాతీయ పార్టీ అయిన బిజెపిలో జాతీయ స్థాయిలో నిర్ణయం లేకుండానే మీకు మంత్రి పదవి వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడానికి మీరెవరు అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ యొక్క సింపుల్ సిటీని చూసి నేర్చుకోండి గాని అనవసరంగా విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహించరని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, చర్ల పద్మ,జీడీ రమేష్,సాయిరాం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మాసుం ఖాన్, బషీర్, భారీ, వాసు, శ్రీధర్ రెడ్డి, కీర్తికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతి

## - ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాల్లో దాదాపు 180 బెస్ట్ అవైలబుల్ సూళ్లను ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ సూళ్లలో విద్య అభ్యాసం కొరకు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బెస్ట్ అవైలబుల్ సూళ్ల లో మొత్తం 25వేల మంది చదువుకుంటున్నారు. ఇందులో 18వేల మంది ఎస్సీ క్యాటగిరీ, 7వేల మంది ఎస్టీ క్యాటగిరీ, ఎస్సీ హరిజనలకు 12వేల హాస్టల్ సీట్లు, డేస్కాలర్స్ 6వేల సీట్లు, ఎస్టీ గిరిజనులకు 7వేలు సీట్లుఊవిద్యార్థులున్నారు. గత రెండు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ఫీజు బకాయి నిధులు విడుదల కాకపోవడంతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కరస్పాండెంట్లు ప్రజావాణిలో కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం అయినది.కరీంనగర్ జిల్లా ప్రజావాణిలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు కలెక్టర్‌కి



వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికీ 2సంవత్సారాల నుండి 200 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వంలో వున్న మంత్రులు, ఎమ్మెల్యేలు తమకు అనుకూలంగా ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్లకు కేవలం 50కోట్లు మాత్రమే నిధులు కేటాయింపులు చేసుకున్నారుని, ఇంకా 150 కోట్లు నిధులు మంజూరు చేయాల్సి ఉండగా ఇప్పటికీ జాడే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాలలో చదువుతున్నది హరిజన గిరిజన పిల్లలే కాబట్టి ఇలాంటి తారతమ్యాన్ని చూపించడం తగదని, పేద విద్యార్థులకు లబ్ధి చేకూర్చే ఇలాంటి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం శోచనీయం అని అన్నారు. ఇది విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టు లాంటిదని, ఇప్పటికైనా 150కోట్ల నిధులను విడుదల చేయాల్సిన ఆవశ్య కత ఎంతైనా ఉందని వారు అన్నారు.రెండు సంవత్సరాలుగా నిధులు విడుదల కాకపోవడంతో బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిర్వాహకులు ఆందోళనకు గురవుతున్నారని, ఫీజు బకాయిల విడుదల కోసం రాష్ట్ర మంత్రులను ఎవరిని కలిసిన కూడా ప్రయోజనం లేకుండా పోయిందని, గత రెండు సంవత్సరాలుగా హాస్టల్ విద్యార్థుల కోసం చేసిన అప్పులకు వడ్డీ చెల్లించలేక, బిల్డింగ్ రెంట్లు కట్టలేక, ఉపాధ్యాయుల జీతాలు చెల్లించలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయలేని పరిస్థితుల్లో తక్షణమే బెస్ట్ అవైలబుల్ పాఠశాలల బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని అని అన్నారు.

# నూతన కమిటీ నియామకం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ ఎలక్ట్రికల్ ట్రేడర్స్ అసోసియేషన్ 2025-27 రెండు సంవత్సరాలు కొరకు సోమవారం ఎన్నికలుజరుపగా తోడుపునూరి మల్లేశం ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సెక్రటరీగా కే.రాజకుమార్, ట్రెజరర్‌గా రాములు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారుగా భూర్ల విద్యాసాగర్ గారిని కూడా ఎన్నుకున్నారు ఈ ఎన్నికల్లో సభ్యులు సూరజ్ శ్రీను టి.వేణు,టి.శ్రీనివాస్, కె.గణేష్,సూరజ్ రాజు, ఆర్.మనోహర్, ప్రతాప్ సభ్యులు పాల్గొని విజయవంతం చేసినారు.

# పదోన్నతి పొందిన కానిస్టేబుల్‌కు సన్మానం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న 1996 బ్యాచ్‌కు చెందిన కనుకుంట్ల లక్ష్మణ్ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది బదిలీపై మెదక్ జిల్లాకి వెళుతున్న సందర్భంగా, గత మూడు సంవత్సరాలుగా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో తన సేవలకు గాను ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ఎస్సై రాజకుమార్, స్టేషన్ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# కొత్తపల్లిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**సూర్య జమ్మికుంట**




జాతీయ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు హుజురాబాద్ ఇన్చార్జి ప్రణవ్ ఆదేశాలతో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కొత్తపల్లిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జరిపారు. జై బాపు జై భీమ్ జై సమిధన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా 17,18,19,20 వార్డులలో పాదయాత్ర నిర్వహించారు.ఇందులో ముఖ్యఅతిథిగా వరంగల్ కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి,కరీంనగర్ కార్పొరేటర్ అశోక్ రావు,పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాజ్యాంగ సంరక్షణ జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,మాజీ దేవస్థాన చైర్మన్ దేశిని కోటి, మాజీ కౌన్సిలర్స్ పొనగంటి మల్లయ్య, బొంగుని వీరయ్య గౌడ్, దేశిని సదానందం,దిద్ది రాము,రావికంటి రాజు,శ్రీహరి,పిట్టల రమేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక,శివకుమార్ గౌడ్, వార్డు సభ్యులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ పరిధిలోని బొమ్మ వెంకన్న చౌరస్తా, నాకా చౌరస్తాలలో కీ.శే.గొట్టి ముక్కుల అనసూయ సత్య నారాయణ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సోమవారం రోజున కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ కార్పొరేటర్లు గొట్టిముక్కల ఉమారాణి వెంకటరమణ, వంగలపవన్, దురిశెట్టి అనూప్, బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్, తణుకు సాయి డివిజన్ ప్రముఖులు, బిజెపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాసులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 246 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన జంగపల్లి గ్రామ ముదిరాజ్ కుల సంఘ సభ్యులు

**సూర్య గన్నేరువరం**



కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్‌ను గన్నేరువరం మండలం లోని జంగపల్లి గ్రామస్తులు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాలు జగన్ రెడ్డి సమక్షంలో కలిసి గ్రామంలో 5 సంవత్సరాలకు ఒక సారి ఘనంగా జరిగే పెద్దమ్మ తల్లి జాతరకు బండి సంజయ్‌ను ఆహ్వానిం చటం జరిగింది. అలాగే పెద్దమ్మ తల్లి దేవస్థానానికి అభివృద్ధి కొరకు నిధులు మంజూరుచేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి జాతరకు తప్పకుండ వస్తానని చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి జాతర కమిటీ సభ్యులు మరియు ముదిరాజు కుల పెద్దలు, కోతి ఆంజనేయులు, చొక్కాల రాజ్ కుమార్, బొజ్జ సంతోష్, గీకుడు ఆంజనేయులు, చింతల రమేష్, జిర్ర ఆంజనేయులు, బొజ్జ శ్రీనివాస్, బొజ్జ రవీందర్, చొక్కాల అమర్, కోతి సంపత్, జిర్ర సంపత్, బొజ్జ సంపత్, చొక్కాల బాలయ్య, కోతి రమేష్, బొజ్జ కనకయ్య, జిట్టి శేఖర్, కోతి రాజేశం, కోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే జయంతోత్సవ కమిటి అధ్యక్షులుగా చంద్రశేఖర్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతోత్సవ కమిటి అధ్యక్షులుగా హుజురాబాద్ పట్టణానికి చెందిన ఇప్పలపల్లి చంద్రశేఖర్ నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా తులసి లక్షణమూర్తి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈనెల 11న హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్‌లో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రక్కన సామాజిక సంస్కర్త, మేధావి, రచయిత, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జయంతికి ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రోడ్డు పక్కనే ప్రమాదకరంగా బావులు ...

## - పట్టించుకోని అధికారులు - ఇబ్బందుల్లో వాహనదారులు

## - కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రాష్ట్ర యువజన నాయకుడు సంపతి ఉదయ్ కుమార్

**సూర్య గన్నేరువరం**

రోడ్డుకు ఆనుకొని ఉన్న వ్యవసాయ బావుల వలన వాహనాదారులకు ప్రమాదం పొంచి ఉందని వెంటనే రక్షణ గోడలు ఏర్పాటు చేయాలంటూ రాష్ట్ర యువజన నాయకుడు సంపతి ఉదయ్ కుమార్ సోమవారం ప్రజావాణిలో కరీంనగర్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గన్నేరువరం మండలంలోని గునుకులకొండాపూర్ లో రోడ్డుకు అనుకోని ఉన్న వ్యవసాయ బావులు ప్రమాదకరంగా ఉన్నాయని దీంతో వాహనదారులు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంట న్నారని అన్నారు. ప్రభుత్వం రోడ్ల మంజూరు చేసినప్పుడు రోడ్డు పనులు పూర్తిచేసిన వెంటనే రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యవసాయ బావుల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన సదరు కాంట్రాక్టర్ల, అధికారుల నిర్లక్ష్యంతో వీటిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నిత్యం అక్కడ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. రోడ్డు కాంట్రాక్టర్ , ఆర్అండ్ బి అధికారులు వెంటనే రహదారులకు ఇరువైపు ఉన్న వ్యవసాయ బావుల రైతులకు నష్టపరిహారం చెల్లించి బావులను పూడ్చాలని లేనిపక్షంలో వాహనా దారులతో కలిసి రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని రాష్ట్ర యువజన నాయకుడు సంపతి ఉదయ్ కుమార్ హెచ్చరించారు.

---

# ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 4 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 881 మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు. 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 421 మంది పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్,



సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసేవారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

---

# దాహం.......... దాహం.......

## - ప్రధాన కూడలిలో కానరాని చలివేంద్రాలు

**సూర్య గంగాధర**

నాలుగు రోడ్ల కూడలి నిత్యం వందలాది మంది తో జనం సంచరించే ప్రాంతం. కనీసం దాహం తీర్చే చలివేంద్రాలు లేకపోవడం శోచనీయం. వందలాది మంది వివిధ ప్రాంతాల నుండి వివిధ గ్రామాల నుండి వస్తూ, వెళ్తూ ఉంటారు. అనేక వ్యాపార స్థలాలకు సముదాయంగా పేర్కొంది. దాహం తీర్చుకుందామంటే, టీ తాగితే తప్ప తాగునీరు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు పేరు చెప్పుకోవడం తప్ప ప్రజా సంక్షేమం గురించి ఎలాంటి పట్టింపు లేదని విమర్శలు వస్తున్నాయి.



వ్యాపార సముదాయాలు ఉన్న కనీసం ఉదారత కనిపించడం లేదు. ప్రధానకూడలిలో దాహం తీర్చే నాథుడే లేరు. వేసవికాలం వచ్చిందంటే స్వచ్ఛంద సంస్థలు ప్రజా ప్రతినిధులు ప్రజల సంక్షేమ కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్ట వలసిన అవసరం ఎంతైనా ఉంది. వివిధ రకాల ప్రకటన కోసం హోర్డింగ్ల బోర్డింగ్ లో కట్టడం తప్ప ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకుడు ఒక్కడైనా కనిపించడం లేదని కూడలిలో ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా స్వచ్ఛంద సంస్థలు గాని ప్రజాప్రతినిధులు గాని, వివిధ స్థాయిలో ఉన్న నాయకులు కానీ, ముందుకు వచ్చి ప్రధానకూడలి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనీప్రజలు కోరుతున్నారు.

---

# ఎక్సైజ్ పోలీసుల దాడులు..

## - 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం.

## - 12 లీటర్ల నాటు సారాయి స్వాధీనం.

## - ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు.ఇద్దరు మహిళలు బైండోవర్



**సూర్య గంభీరావుపేట**

ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని గంభీరావుపేట మండలం ముచ్చర్ల లింగన్నపేట గ్రామాలలో ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా లింగన్నపేట ముచ్చర్ల గ్రామాలలో సారా తయారీకి ఉపయోగించే 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అదేవిధంగా 12 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ తెలిపారు. సముద్రా లింగాపూర్ తండాకు చెందిన ఇద్దరూ మహిళలు గుడుంబా తయారు చేస్తున్నారని అనుమానంతో గంభీరావుపేట తహసిల్దార్ మారుతి రెడ్డి ముందు బైండోవర్ చేశారు. మండలంలో గుడుంబా గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే వివరాలు తెలియజేయాలని ఎక్సైజ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై శైలజ కానిస్టేబుళ్లు రాజు కిషోర్ మల్లేష్ వర్మ రాకేష్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

---



# టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసినటు వంటి ప్రజలకు, ఉద్యోగులకు, అధికారుల దాహార్తి తీర్చడం కోసం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం శ్రీకారం చుట్టడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీఎన్జీవోల సంఘం నాయకులు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలలో చాలా అభినందినీయమని కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలకు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగం లక్ష్మణరావు టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ గౌడ్ కార్యదర్శి డాక్టర్ అరవింద రెడ్డి కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మేందర్ సింగ్ జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ జిల్లా సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి కరీంనగర్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ ఉమెన్ ఎంప్లాయిస్ చైర్మన్ ఇరుమల్ల శారద డ్రైవర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మంజీత్ సింగ్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి కార్యదర్శి లింగయ్య నాయకులు పోలు కిషన్ నగేష్ గౌడ్ శైలజ సబితా కరుణాకర్ లవ కుమార్ నారాయణ అజ్గర్ కయ్యం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణికి 40 దరఖాస్తులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గల ఆడిటోరి యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 40 ఫిర్యాదులు, వినతులను కలెక్టర్ బి సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. వీటినిఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్ కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రాములోరిని దర్శించుకున్న బండి సంజయ్

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రి గారి పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 4 నుండి 16 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వయంభూగా వెలసిన సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారి కే సుధాకర్ కేంద్రమంత్రిని శాలువాతో సత్కరించి స్వామివారి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జమ్మికుంట మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నా



# సన్న బియ్యంతో ప్రజల కడుపు నింపుతున్న కాంగ్రెస్ పార్టీ

### - వి. ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

ఇంతకాలం రేషన్ ద్వారా ఇస్తున్న దొడ్డు బియ్యం తినలేక బాధపడుతున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యంతో ప్రజల కడుపు నిండుతుందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణం లోని ఇందిరానగర్ లోని 13వ వార్డులో అర్హులందరికి అందిస్తుందని అన్నారు. ప్రజలకు సన్న బియ్యం ఇస్తుండడంతో వారు తమ కుటుంబంతో ఆనందంగా గడుపుతున్నారని, కాంగ్రెస్ పార్టీకి ప్రజల సంతోషమే ముఖ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కష్టాలు తీర్చే పార్టీ అని, ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యంతో భోజనం చేయడం సంతోషాన్ని కలిగించిందని, ధనిక వర్గాలు తినే సన్న బియ్యం నిరుపేద గడపల్లో కూడా వండడం



గొప్ప విషయమని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్ధిదారులు అమ్ముకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు రేషన్ షాపులో సన్నబియ్యం కోసం పోటీ పడుతున్నారని, ఈ పథకం ప్రవేశ పెట్టిన వారం రోజులలోపే 95 శాతం మంది సన్నబియ్యం తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఉచిత సన్నబియ్యం కొనసాగుతుందని, దేశ చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆదుకుంటూ సంక్షేమ పథకాలైన సన్నబియ్యం, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, రూ. 500 కే సిలిండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డు లబ్ది దారులకు నెలకు 2500 వరకు ఆదా జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆదిత్యం ఇచ్చిన శ్రీవాణి మాట్లాడుతూ మా ఇంటికి ప్రణవ్ బాబు వచ్చి భోజనం చేయడం సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, సొల్లు బాబు, యేముల పుష్పలత, కాజీపేట శ్రీనివాస్, సుగుణాకర్ రెడ్డి, చందమల్ల బాబు, చందమల్ల నరేష్, తిరుపతి, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కుటిల ప్రయత్నాలను తరిమికొడదాం

### - కే. కే. మహేందర్ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజ్యాంగాన్ని రూపుమాపాలని కుటిల ప్రయత్నం చేస్తున్న బిజెపిని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించారు.జై బాబు..జై భీమ్..జై సంవిధాన్ పేరిట రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సిరిసిల్లలో భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్రను సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మొదటగా గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి పాదయాత్ర ప్రారంభించారు.28వ వార్డు ప్రతిపాక వీధిలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం అక్కడి నుండి పెద్ద బజారు మీదుగా చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్ర కొనసాగించారు.అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కాపాడాలని రాహుల్ గాంధీ పిలుపుమేరకు రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు.భారత దేశంలో 10 సంవత్సరాలు బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడిచిందని,బిజెపికి 400 సీట్లు ఇస్తే భారతదేశాన్ని మారుస్తామని ప్రకటించిన నేపథ్యంలో ముందస్తుగా గమనించిన రాహుల్ గాంధీ ఈ దేశాన్ని కాపాడాలని పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. రాజ్యాంగాన్ని రూపుమాపాలని బిజెపి కుటిల ప్రయత్నాన్ని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మహేంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ స్వాతంత్రం ఇచ్చిందని,దళిత బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించిందన్నారు. బీసీలను చైతన్యపరిచేందుకు బీసీ బిల్లు చట్టసభల్లో ఆమోదం తెలపాలని ఢిల్లీలో రేవంత్ రెడ్డి ధర్నా చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఏది చేసిన చిత్తశుద్ధితో చేస్తుందన్నారు బిజెపి బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ నియంతృత్వ పోకడలకు పోతు చీకటి ఒప్పందం చేసుకుంటున్నాయని మహేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అవేజ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు పిసిసి కార్యవర్గ సభ్యులు సంగీతం శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ హైస్కూల్‌లో అభినందన సభ

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని కాకతీయ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఆసియాలోని అతిపెద్ద ఒలంపియాడ్ ఎస్ ఓ ఎఫ్ వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ మరియు నేషనల్ సైన్సు ఒలంపియాడ్ లో మెడల్ ఆఫ్ డిస్టింక్షన్ మరియు గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించిన విద్యార్థులకు పాఠశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. ఈ పోటీ పరీక్షల్లో మొత్తము 457 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా, 306 మంది విద్యార్థిని, విద్యార్థులు లెవెల్ టూ కు ఎంపికయ్యారు. లెవెల్ వన్ లో ఎన్.ఎస్.ఓ నుండి గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్‌కి 103 మంది, మెడల్ ఆఫ్ డిస్టెన్స్‌కు 51 మంది ఎంపిక య్యారు. ఐ.ఎం.ఓ నుండి గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు 164 మంది ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినీ విద్యా ర్థులకు సర్టిఫికెట్స్ మరియు గోల్డ్ మెడల్స్‌తో సత్కరించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మండల సిఅర్పి మల్లయ్య, మంథనిమండల ట్రస్మా అధ్యక్షులు పి.ఎస్ అశోకన్, స్టేట్ రిసోర్స్ పర్సన్ గీట్ల భరత్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ఇటీవల డీఎస్సీలో ఫిజికల్ సైన్స్ లో మండల టాపర్‌గా నిలిచిన శీలం దేవేందర్ రెడ్డిని పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి శాలువాతో సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిలో విద్యానందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధి స్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.టి.యు మండల ప్రెసిడెంట్ బౌత్ కిషోర్, పాఠశాల డైరెక్టర్స్ రవికిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావనీలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

**సూర్య సెంటినరీ కాలనీ**




లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు రేకుర్తి కంటి హాస్పిటల్ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో లద్నాపూర్ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ వనం రామచందర్ రావు, కాంగ్రెస్ మంథని అసెంబ్లీ యూత్ కన్వీనర్ బర్ల శ్రీనివాస్ సహకారంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 103 మంది పాల్గొనగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మరియు టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి 28 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా వారిని ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగిరి ఎఎస్ఐ స్వామి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు సహాయం చేయాలని తెలి పారు. అలాగే ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి కంటి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ లకు క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, పరంకుశం శ్రీనివాస చారి, తీగల శ్రీధర్, కాటం సత్యం, లద్నాపూర్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం కేంద్రంలో దళిత సంఘం ఆధ్వర్యంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం మండల కమిటీని ఎన్నిక చేసినట్లు నాయకులు ప్రకటిం చారు. ఉత్సవ మండల కమిటీ అధ్యక్షుడినిగా కవ్వంపల్లి చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా సదానందం, మల్లారపు మహేందర్, కార్యదర్శులుగా జల్లి రమేష్, బాసంపల్లి సర్వేశం, సంయుక్త కార్యదర్శి ఆసంపల్లి శంకర్, ప్రచార కార్యదర్శులుగా కాంపల్లి రమేష్, ఆసంపల్లి శ్రీనివాస్, రాచర్ల అనిల్, కప్పల సాయిలు, చెవుల అజయ్, కార్యవర్గ సభ్యులుగా పొన్నం మనోజ్, ఇరుకుల సచిన్ (రవి), బొమ్మ ఓం ప్రకాశ్, వడ్లూరి శ్రీనివాస్, న్యాతరి శంకర్ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు బాపయ్య,రాజనర్సు,దుర్గయ్య,కొండయ్య,శంకర్ తదితరులు ఉన్నారు.

## ఓదెల మండల ప్రధానోపాధ్యాయుల సమావేశం

**సూర్య ఓదెల**

ఓదెల మండలం లోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక, ప్రాథమికోన్నత, కేజీబీవీ, మోడల్స్ స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమావేశం సోమ వారం రోజు నిర్వహించారు. మండల విద్యాధికారి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 2025 -26 విద్యా సంవత్సరానికి గాను మహిళా సంఘాలతో విద్యార్థుల యూనిఫామ్ కుట్టించడం, మే నెల 29 వ తారీకు వరకు పాఠశాలలకు అందించడం గురించి చర్చించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై చర్చించడం, ఈనెల తొమ్మిదవ తేదీ నుండి జరిగే విద్యార్థుల వార్షిక పరీక్షల నిర్వహణ గురించి చర్చించారు. ఎండా కాలం త్రాగునీరు, మిడ్ డే మీల్స్, యు డైస్ ప్లస్, ఎఫ్ ఆర్ఎస్ అటెండెన్స్, టాయిలెట్స్ నిర్వహణ అంశాల గురించి చర్చించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో తిరుపతి, ఏపీఎం లతా మంగేష్కర్, ప్రధాన ఉపాధ్యాయులు సాంబయ్య, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు,ఏపిసి చైర్మన్లు, పిఆర్‌పిల తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- ఎంపిడివో కొప్పుల శ్రీనివాస్**


**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని గ్రామాల్లో గ్రామ పంచాయతీ, రద్దీ ప్రదేశాల్లో వేసవికాలం దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పా టు చేయాలని ఎంపిడివో కొప్పుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవికాలం లో చేపడుతున్న ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలనీ, అర్హులైన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని సూచించారు. నిమ్మనపల్లి లో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసే విధంగా పంచాయతీ కార్యదర్శి నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం పై నిరంతరం పనులు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశం కో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అనిల్ కుమార్ మామిడి ఆధ్వర్యంలో భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ మంచి కట్ల శరద, మండల నాయకులు కల్ర మణికంఠ,ఎగ్రోళ్ల రాజయ్య, మాల సంఘం నాయకులు కల్ర శంకర్, కల్ర శ్రీనివాస్, కల్ర రమేష్, కల్ర కొమురయ్య, చెవుల మల్లేష్, కల్ర రవీందర్, గ్రామ పెద్దలు పింగళి కృష్ణారెడ్డి, వెన్నం చంద్రశేఖర్ రెడ్డి, నీలం సాగర్ రెడ్డి, నీలాం ఆదిరెడ్డి, దూలం శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# జమ్మికుంటలో అభి శ్రీ ఫౌండేషన్ కార్యాలయం ప్రారంభం

**సూర్య, జమ్మికుంట**



ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలని అభిశ్రీ ఫౌండేషన్ ఛైర్మెన్ ఆవుల వేంకటేశ్వర్లు అన్నారు. వికలాంగులకు, దివ్యాంగులకు, నిరుపేద విద్యార్థులకు, వితంతులకు ఆదుకోవడానికి, నిరుద్యోగులకు యువతకు అవకాశాల కల్పించడం కోసం వారికి అండగ ఉండడానికి గొప్ప లక్ష్యం తో అభిశ్రీ అభి శ్రీ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని ఫౌండర్ ఛైర్మెన్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ పంపు సమీపం లో బ్రాంచ్ కార్యాలయాన్ని సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అభి శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పటి నుండి సుమారు 4వేల మంది వికలాంగులకు, దివ్యాంగులకు సేకరించి ఉచిత భోజనం, వసతి కల్పించి విద్యతో పాటు కంప్యూటర్ శిక్షణ నేర్పించి ఎదరికో ఉద్యోగ అవకాశాల కల్పించి సమాజంలో గౌరవంగా తల ఎత్తుకొని తిరిగేలా తయారు చేశామన్నారు. అదే విధంగా అనేక సేవా కార్యక్రమాలు అభి శ్రీ ఫౌండేషన్ చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలోని టీం లీడర్స్ మరింత సేవ చేయాలని గొప్ప సంకల్పం తో జమ్మికుంట లో తమ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభించడం అభినందనీయం అని అన్నారు. అభి శ్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులను అందరినీ అభినందించారు. అనంతరం అర్హులైన టీం లీడర్స్ నీ శాలువాలతో ఘనంగా సత్కరించి మేమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీమ్ లీడర్ పాషా, కో - ఆర్డినేటర్ బైరీ సత్యం, డీకొండ రాజేందర్, మిరియాల్కార్ బాలాజి, ప్రభు పాటు సుమారు 50 మంది టీమ్ లీడర్స్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

- పదవి ఉన్నా లేకున్నా కార్యకర్తలకు అడ్డంగా ఉంటా
- కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య, సారంగాపూర్**




భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేచపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాదయాత్ర నిర్వహించారు .ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్లను మార్చేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం యొక్క చర్యలను తిప్పికొట్టేందుకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బీరం రాజేష్, మండల అధ్యక్షుడు ఆసడి హరీష్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చేకుట శేఖర్ యాదవ్, మాజీ జెడ్పి సభ్యురాలు భూక్య సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సందయ్య, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, చెరుపూరు సుభాష్ యాదవ్, గుడిసె జితేందర్ యాదవ్, ఇబ్రహీం, బేర మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే జయంతి కరపత్ర ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



మహాత్మ జ్యోతిబాపూలే 109వ జయంతోత్సవ కార్యక్రమం కరపత్రాన్ని సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమాన్ని ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొని విజయవంతం చేయాలని పలువురు వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్, అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, మారేపల్లి శ్రీనివాస్, మట్టెల ప్రకాష్, మేకల తిరుపతి, పాక సతీష్, కొలిపాక శంకర్, ఉప్పు శ్రీనివాస్, సొల్లు బాబు, సునీత, కొలిపాక సమ్మయ్య, సందేల వెంకన్న, ఆలేటి రవీందర్, ఆకుల సదానందం, రొంటాల సుమన్, బుర్ర కుమార్, ఎర్ర బొజ్జ నారాయణ, చిలుకమారి శ్రీనివాస్, రామ్ సారయ్య, బండారి శ్రీనివాస్, కొలిపాక సారయ్య, అప్పర్, మొలుగూరి కొమరయ్య, సాదుల రవీందర్, గోస్కుల మధుకర్, దాట్ల ప్రభాకర్, నడిగోటి రమేష్, కల్వల మల్లయ్య, కామెర లక్ష్మణ్, రాజేష్, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూరులో ఘనంగా జీవిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య-మానకొండూర్**



కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా ఛైర్మన్ జీవి రామకృష్ణా రావు జన్మదిన వేడుకను మానకొండూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు గజమాలతో వేసి శాలువాతో ఘనంగా జీవిఆర్ ను సన్మానించి కేక్ కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ ఆశీస్సులు జీవి రామకృష్ణారావుకు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు. కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం జీవిఆర్ నిరంతరం కృషి చేశారని తెలిపారు. రానున్న రోజుల్లో ఆయన మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సొసైటీ ఛైర్మన్ నల్ల గోవిందరెడ్డి, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, అడప శ్రీనివాస్, రామంచ గోపాల్ రెడ్డి, గుర్రం కిరణ్ గౌడ్, పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్, దండబోయిన శేఖర్, ఎడ్ల సతీష్, సందీప్, కిరణ్, భూమారాజ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు జన్మదిన వేడుకలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామ కృష్ణారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కరీంనగర్ నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్ సోమవారం రోజున మానకొండూరులోని వారి నివాసంలో కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జివి రామకృష్ణ రావును గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని మిఠాయిలను తినిపించుకున్నారు. ఈ సందర్భంగా నగర బి ఆర్ అధ్యక్షుడు చల్ల హరి శంకర్ మాట్లాడుతూ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్ల హరి శంకర్ వెంట కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బండారు వేణు, మానకొండూరు మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు అడప శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు యాదగిరి సీనియర్ నాయకులు నెల్లి శంకర్, గడ్డం నాగరాజు, మానకొండూరుకు సంబంధించిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బీడీ కార్మికురాలికి 4000 పెన్షన్ ఇవ్వాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ప్రతి బీడీ కార్మికురాలికి 4000 పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు కదారి రాములు, ప్రధాన కార్యదర్శి అజ్జు వేణు డిమాండ్ చేశారు. సిరిసిల్ల కార్మిక భవనంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో బీడీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన కరువుభత్యం వీడిఏ ప్రకారం వెయ్యి బీడీలకు 261 రూపాయల 97 పైసలు బీడీ టేకేదారులు బీడీ కంపెనీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఈపీఎఫ్ఓ ద్వారా కనీస పెన్షన్ 6 వేలు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎలాంటి నిబంధనలు లేకుండా 4 వేల రూపాయల ఆసరా పెన్షన్ హామీని బీడీ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## గుమ్లాపూర్‌లో జై బాపు జై భీమ్ జై సం విధాన్ యాత్ర

**సూర్య, చొప్పదండి**



మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి చొప్పదండి ఇంచార్జి పత్తి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షాతో సహ బిజెపి నాయకులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నట్లుగా ఉదన్నారు. ఈ నిరంకుశ పాలన వైఖరికి నిరసనగా అలాగే మహాత్మగాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో పాటు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావచ్చిన నేపథ్యం లో ఈ పాదయాత్ర ద్వారా దేశ ప్రజలను జాగృతం చేసి వారిని చైతన్యవంతం చేయడానికి పాదయాత్ర చేపట్టామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిబి ముక్త్ పంచాయితీ కింద గ్రామాల పర్యటన

**సూర్య, హుజురాబాద్ రూరల్**

టిబి ముక్త్ పంచాయితిల కొరకు ఎన్టిఈపి, టిబి అలర్ట్ ఇండియా, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ అధికారులు సోమవారం హుజురాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని కందుగుల, ధర్మరాజుపల్లి, సిర్సపల్లి గ్రామాలలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బందితో కలిసి ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు సిబ్బంది ప్రజలకు టిబి అవగాహన కల్పించారు. ఆయా గ్రామ పంచాయితిల కార్యదర్శులతో ముక్త్ పంచాయితి అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిఈపి హుజురాబాద్ టిబి ట్రీట్ మెంట్ సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులు స్వప్న, మధుకర్, ఆమ్ సెంటర్ ఇంచార్జీ సైద, సిర్సపల్లి సబ్ సెంటర్ ఇంచార్జీ శోభ, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు మేనేజర్ రవీందర్, తెలంగాణ స్టేట్ లీడ్ పురుషోత్తం, కరీంనగర్ డిస్ట్రిక్ట్ లీడ్ ప్రభాకర్, ఎం&ఈ ఆఫీసర్ రాజేందర్, హుజురాబాద్ కో ఆర్డినేటర్ గీతాంజలి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కార్మిక క్షేత్రంలో సిఅండ్ఎండి కార్మిక చైతన్య యాత్ర


**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సిఅండ్ఎండి సోమవారం నేనావత్ బలరాం నాయక్ సోమవారం కార్మిక చైతన్య యాత్ర లో పాల్గొన్నారు. గతంలో రామగుండం, శ్రీరాంపూర్ రీజియన్‌లో ఈ కార్మిక యాత్ర పూర్తి అయిన విషయం విదితమే. ఈ క్రమంలో మణుగూరులో కార్మికులతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. అనంతరం సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ పీకే ఓసీ–2 లో న్యూ సైట్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. క్యాంటీన్‌లో కార్మికులతో కలిసి టిఫిన్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పా, పిపి), డి.సత్యనారాయణ రావు(ఈఅండ్ఎం), జిఎం దుర్గం రాంచందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో పలువురు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. సిద్దిపల్లె గ్రామ పంచాయతీ భూరకాయ పల్లె గ్రామంలో సజ్జనవు సుగుణమ్మ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. పెంచికల్ పేట్ గ్రామంలో తన అభిమాని పెద్దవ్వ కుంభం లచ్చవ్వ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పై మంత్రికి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని హైదరాబాద్ లో తెలంగాణ శాసనమండలి ప్రాంగణంలో లద్నాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పై చర్చించారు. ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.